విజయభాస్కర్ ప్రొడక్షన్స్

దాసరి నారాయణరావు

పాడవోయి భారతీయుడా!

నిర్మాతలు: వడ్డే రమేష్, డి.బి.నారాయణ సంగీతం: కె.వి.మహదేవన్



—* కథా సంగ్రహం *—

దేనియల్ :- నా పేరు దేనియల్. మాది చాలా పేదకుటుంబం అయినా ఒక ధర్మాత్ముడి ఆదరణ మూలంగా విదేశాలకు వెళ్ళి చదువుకున్నాను. అక్కడే ఒక ఇంగ్లీషు అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుని ఆమెను మనదేశం తీసుకొచ్చాను. కాని నా భార్యా మూర్ఖత్వం మూలంగా నా జీవితం ముక్కలు చింపిన విస్తరయింది. నా పరువు బజారుపాలు అయింది. నేను బ్రతకటమే వ్యర్థమనిపించింది. అందుకే ఆత్మహత్య చేసుకుందామని బయలు దేరాను.

ఖాసిం :- అప్పుడు బ్రతుకు మీద విరక్తితో ఆత్మహత్య చేసు కోబోతున్న దేనియల్ని నేనే రక్షించాను. ఇద్దరికిద్ద రమూ జీవితంలో దెబ్బలు తిన్నవాళ్ళమే-ఒకళ్ళని ఒకళ్ళం ఓదార్చుకున్నాం ఇప్పుడు మేం యిద్దరం ప్రాణస్నేహితులం, హాయిగా సాగిపోతున్న మా జీవితాల్లోకి హఠాత్తుగా ఒక దొంగ ప్రవేశించాడు.

రామయ్య:- నిజమే నేను దొంగనే దొంగగానే వాళ్ళకు పట్టు బడ్డాను. కాని నిజానికి నేను దొంగను కాను. నిజాన్ని ఈ సంఘానికి తెలియజేయాలని వ్యర్థ ప్రయత్నం చేసి, చివరికి బ్రతుకు దెరువు కోసం దొంగ నయ్యాను. భార్యాబిడ్డల్ని పోగొట్టుకొన్న నాకు ఖాసిం దేనియల్ల ఓదార్పు లభించింది. ముగ్గురం ఒక్కటిగా కలిసిపోయాం. కష్టాలు సుఖాలు కలిసి పంచుకున్నాం. చిన్న వ్యాపారం

పెట్టుకున్నాం- అది పెరిగి పెద్దదవుతోంది. ఒక నాడు ఒక పాపాయి మాకు దొరికింది, ఎవరుకన్న బిడ్డో మా చేతుల్లో అతి గారాబంగా పెరిగింది, పాపో పెరిగి పెద్దదయింది. మావ్యాపారమూ అభి వృద్ధి చెందింది.

భారతి :- అవును ఆ వూళ్ళో మేం ధనవంతులం, నా ముగ్గురి తండ్రుల ప్రేమానురాగాలతో నా జీవితం ఆనందంగా గడిచిపోతోంది. కాని యింతలో ఒక అబ్బాయి అతి గమ్మత్తుగా నా మనసులో ప్రవేశించాడు, నామనసు అతనికి అంకితమై పోయింది. కాని యింతకాలం కలిసి మెలసి వున్న ముగ్గురూ నా పెళ్ళి విషయంలో మూడుగా చీలిపోయారు. వారి మధ్య ఐకమత్యం నశించింది. పోట్లాడుకున్నారు. షాపు విడగొట్టుకొని చీలిపోయారు. యిదంతా చూస్తూ ఏడుస్తూ వుండడం తప్ప నే నేమీ చేయలేక పోయాను,

దేవయ్య :- నిజమే పాపం చిన్నపిల్లకదా! బెంబేలుపడి పోయింది. కాని నేనున్నానుకదా : కుర్రాణ్ణి పట్టు కున్నాను- ముగ్గురితో పట్టుగా ఒకనాటకం ఆడాను భారతికి భారత్ కుమార్‌కి పెళ్ళి నిర్ణయించాను. బ్రహ్మాండంగా పెళ్ళి జరగబోతోంది. యింతలో ఏదోగొడవ - గందరగోళం- అంతా తికమక- కొట్టుకున్నారు .... అయ్యో - అమ్మో

—: పాటలు :—

రచన : పాట - 1 పాడినవారు :

ఆరుద్ర జానకి, వాణీజయరామ్

హాయ్ హాయ్ జనాబు–పెళ్ళాడే జనాబు
అడుగుతాం మెహబాబు–ఏది ఏది జవాబు ॥హాయ్॥
షాదీకె బాద్ పహత్ రాత్
గదిలో ఉన్నది పువ్వుల పానుపు
పక్కన ఉన్నది వలపుల వేలుపు
గంధం ఉన్నది పన్నీరు ఉన్నది
మత్తు మత్తు మత్తెక్కే అత్తరున్నది అగరొత్తులున్నవి
ఆ....ఆ....ఆ.. ఆమత్తు ఎవరిదంటే ఏమంటావ్
బతాయియే జనాబ్
ఎవరిది యింకెవరిది ఆ కొత్తపెళ్ళికూతురుదని చెప్పాలి ॥హాయ్॥
ఎదుటనె ఉన్నది అందాలమేనక
చెంతనె ఉన్నది పెళ్ళికుమారిక
ఊర్వశి ఉన్నది రంభా ఉన్నది
తళుకు బెళుకు కులుకులాడి అప్సరున్నది తిలోత్తమున్నది
ఆ....ఆ ఆ.. అందరిలో సుందరాంగి ఎవరంటే ఏమంటావ్
బతాయియే జనాబ్
ఎవరు యింకెవరు
ఆ కొత్త పెళ్ళికూతురని చెప్పాలి
అన్నిటి కన్న వెచ్చని దేది
తొలి... తొలి....తొలి . తొలి కౌగిలి
అన్నిటి కన్న తీయని దేది
తొలి తొలి తొలి తొలి ముద్దు
అన్నిటి కన్న ముచ్చటయేది
తొలి తొలి తొలి తొలి రేయి
స్వర్గం కన్న స్వర్గం యేది
తొలి... తొలి....తొలి....తొలి....ఆ!! ॥హాయ్॥

రచన : పాట - 2 పాడినవారు.

సి. నారాయణరెడ్డి యస్.పి.బాలసుబ్రహ్మణ్యం

చల్ బేటా రాజా చల్.... హా హా।
చలో చలోరే బేటా-సునో సునో నా మాటా
గుర్రం గుర్రం అంటారు
నీ గొప్ప ఎవరికి తెలుసంటా ..ట....ట...టా అరేజా ॥చలో॥

నీ పేరుతో యాగాలెన్నో జరిపారు
నిన్ను ముందుంచి యుద్ధాలెన్నో చేశారు
గెలిచిన నాడు తమదే గొప్పంటారు
ఓడిన నాడు నీదే తప్పంటారు
రేసుల్లో నీ మీదే పందెం కాస్తారు
జాక్ పాటొస్తే అరెమియా
తమ జాతక మంటారు
నసీబు లేకుంటే నిన్నే
నాసిగుర్రమని తిడతారు-సన్నాసి గుర్రమని తిడతారు ॥చలో॥

సున్ బేటా రాజా

నీ కళ్ళకు మనుషులు గంతలు కడతారు
అవి కట్టిన వాళ్ళే తామే తప్పుదారి పడతారు
బతుకంతా నీ కాళ్ళమీదే నిలబడతావు నువ్వు
క్షణమైనా తమ మాట మీద నిలబడలేరు వాళ్ళు
ఉన్ననాడు లేనినాడు తోడు ఉంటూ ఉన్నావు
మళ్ళీ ఒక జన్మ ఉంటే మన రూపాలు మారాలి
అప్పుడైనా ఓ భాయీ నీ అప్పు తీర్చుకోవాలి ॥చలో॥

బసా చలో బేటా .. హా ....హా

రచన : పాట - 3 పాడినవారు :
దాశరథి బాలసుబ్రహ్మణ్యం, రమోల

హరెవా ... అరెరెరె!

పాపాయికి నడకొచ్చింది పకపకా నవ్వొచ్చింది
అల్లా పంపితె వచ్చింది-ఇల్లంతా వెలుగిచ్చింది ॥పాపాయికి॥
ఇరుగమ్మా చెప్పింది-పొరుగమ్మా చెప్పింది
వెనుకమ్మా చెప్పింది-ముందమ్మా చెప్పింది
నా బేటీతో సాటి-ఈ పేటలో నహీ
ఏ చోటులో నహీ — నహీ — నహీ
సారే జహాఁమేఁ కహీఁభీ నహీఁ ॥పాపాయికి॥
యిన్ అంటె లోనికి-కమ్ అంటె రమ్మని
యిన్-కమ్ అంటె రాబడి-యిది మాటల గారడి
రా అంటె కమ్ అని-బడి అంటె స్కూల్ అని
రాబడిలోనూ గారడి-యిది మాటల గారడి
పాపాయికి చదువొచ్చింది-బాప్‌రే బాప్ తెలివొచ్చింది
అల్లా పంపితె వచ్చింది-యిల్లంతా వెలుగిచ్చింది ॥పాపాయికి॥
ఒంటి కాలితో కుంటొచ్చు-ఒంటి కన్నుతో చూడొద్దు
కళ్లమూసుకొని గెంతొచ్చు-కళ్లుమూసుకొని బతకొద్దు
ఎగిరి ఎగిరి ఆడొచ్చు ఎగిరెగిరి పడవద్దు
పాపాయికి ఆటొచ్చింది-పాపాయికి పాటొచ్చింది
పాపాయికి చదువొచ్చింది-పాపాయికి తెలివొచ్చింది
మీ ముగ్గురికీ వయసొచ్చింది-మీ ముగ్గురికీ వయసొచ్చింది

రచన : పాట - 4 పాడినవారు :
సి. నారాయణరెడ్డి యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

పందెం పందెం - పందెమే జీవితానికి అందం
ఆ పందెంలో మన మెవ్వరికీ అందం-అందనే అందం ॥పందెం॥
మబ్బూ మబ్బూ పందెంలో మెరుపు పుడుతుంది

చూపు చూపు పందెంలో-చురుకు పుడుతుంది
కోడీ పుంజూ పందెంలో గుడ్డు పుడుతుంది
ఆడా మగా పందెంలో-
అంతా పుడుతూ౦ది-జగమంతా పుడతుంది ॥పందెం॥
గెలుపు ఓటమి దైవాధీనమని-అన్నాడెపుడో ఎవడో పిచ్చిముని
ఓటమి కన్నా చావులేదురా-గెలుపును మించిన బతుకు లేదురా
ఆ బతుకే కావాలంటే ఆ గెలుపే పొందాలంటే ॥పందెం॥
రాజ్యం కోసం పందెం లేనిదే-నాటి భారతం లేదు
పలనాటి భారతం లేదు రమణి కోసం పందెం లేనిదే
రామాయణమే లేదు ఏ ప్రేమాయణమూ లేదు
ఎన్నో కథలకు మూలంరా ఈ పందెం
ఏ కథకు నాందీ అవుతుందోరా ఈ పందెం
నా పందెం ... వెయ్ .... వెయ్ .... వెయ్ ॥పందెం॥

రచన: పాట - 5 పాడినవారు :
ఆత్రేయ బాలసుబ్రహ్మణ్యం, సుశీల

సారీ !
సారీ !
సారీ ....సారీ ... - జరిగిన దానికి సారీ
మన్నించాలి ఈ సారీ - మనసారా చెప్తున్నాను సారీ
సారీ! .. సారీ ....! - జరిగిన దానికి సారీ
మన్నించాలీ ఈ సారీ - మనసారా చెప్తున్నాను సారీ!
ఏమిటో ఆలోచిస్తున్నారు
అబ్బే! ఏ లేదు
చెప్పండి !
సారీ చెప్పాలని వచ్చాను తొలిసారి -
పెదవి విప్పలేక వెళ్ళాను ప్రతిసారి

తప్పుగ మిమ్ము అనుకున్నాను తొలిసారి -
అది చెప్పాలనే నేనూ వచ్చానీసారి
సారీ !
సారీ !
ఏమిటలా ఉన్నారు !
ఎలా ?
అదోలా ?
అంటే ?
అంటే ?

మంచున తడిచిన మల్లెపడుచులా - మబ్బున మెరసిన మెరపు కన్నెలా
పొద్దు పొడుపులా ముద్దు ముడుపులా ॥సారీ॥
మల్లెలు సొగసే తెల్లదనంలా - మెరపున ఉరికే దుడుకుతనంలా
మగసిరి దొరలా - మనసుకు గురిలా ॥సారీ॥
పెదవులు చిలికిన చిలికింతలకు - అవి ఎదలో పెట్టిన గిలిగింతలకు
కాదు
పరువం వేసిన కేరింతలకు - అవి మరలా చేసే కవ్వింతలకు ॥సారీ॥

రచన: పాట - 6 పాడినవారు :
సి. నారాయణరెడ్డి బాలసుబ్రహ్మణ్యం, సుశీల

బాల భారతి నుదుట చిమ్మిన రక్తం - భావి భారతిఎదనుమాయని గాయం
శిలువపైన ఏసుక్రీస్తు - చిందించిన రక్తమిది
శిలల దెబ్బలకు మహమ్మదు - ఒలికించిన రక్తమిది
గుండు దెబ్బతో గాంధీ గుండెనుండి
చిందిన రక్తమిది - చిమ్మిన రక్తమిది
చెప్పండీ ఈ రక్తం కులమేదో - మీరే చెప్పండీ ఈ రక్తం మతమేదో
పాడవోయి భారతీయుడా - పాడవోయి భారతీయుడా

భరతావని వృక్షమని - ప్రాంతాలే కొమ్మలని
సమ భావం మూలమని - సమైక్యతే ఫలమని ॥పాడవోయి॥

ఎవరు హిందు ఎవరు ముస్లిం - ఎవరురా కిరస్తానీ
ఎవరిది తెలుగెవరి దాంగ్లం - మెవరిది హిందూస్థానీ
ఒకే తోట వికసించిన - రక రకాల పువ్వులురా
ఒకే వాణి గుడిలో వెలుగొందిన - మణి దివ్వెలురా ॥పాడవోయి॥

వేల చుక్కలున్నా వెలుతు రొక్కటేనని -
కోవెల లేవైనా దైవమొక్కటేనని
మానవతను నిర్మించని - మతం మృతమని
మనిషిని మనిషిగ తీర్చని - కులం వ్యాకులమని ॥పాడవోయి॥

హిందువు తాగే నీరు వేరా - ముస్లిం పీల్చే గాలి వేరా
కిరస్తాని చూసే వెలుగు వేరా - శిక్కులు నడిచే నేల వేరా
బౌద్ధుల సూర్యుడు వేరా - జైనుల చంద్రుడు వేరా
ఒకే సూర్యుడొకే చంద్రుడు - ఒకే గాలి ఒకే నీరు
ఒకే నేల ఒకే నింగి ఐనపుడు
ఎందుకిన్ని వర్ణాలు ఎందుకిన్ని వర్గాలు
ఎందుకిన్ని కులాలు - ఎందుకిన్ని మతాలు
వద్దు వద్దు వద్దు
ఈ అంతరాలు వద్దనీ - ఈ విభేదాలు వద్దని
అపార్థాలు వద్దని - ఏ అనర్థాలు వద్దని
భరత జాతి ఒక్కటేననీ - జై హింద్
భరత జాతి ఒక్కటేననీ - జై హింద్
పాడవోయి భారతీయుడా
ఈ దేశం పరువును కాపాడవోయి భారతీయుడా ॥పాడవోయి॥

టెక్నిషియన్స్ :

సంగీతం : కె. వి. మహాదేవన్, పుహళేంది
కెమెరా : వి. యస్. ఆర్. క్రిష్ణారావు
కూర్పు : జి. జి. క్రిష్ణారావు
కళ : భాస్కరరావు
పాటలు : ఆత్రేయ, డా॥ సి. నారాయణరెడ్డి, డా॥ దాశరధి, ఆరుద్ర
ప్లేబాక్ : పి. సుశీల బాలసుబ్రహ్మణ్యం, జానకి, వాణీజయరాం, రమోలా
మేకప్ : మల్లిఖార్జునరావు, సాంబయ్య
కాస్ట్యూమ్స్ : కె. సూర్యారావు
పబ్లిసిటీ : గంగాధర్
స్టిల్సు : సత్యం (జైహింద్)
ప్రాసెసింగ్ : విజయా లేబరేటరీ
రికార్డింగ్, రీ-రికార్డింగ్ : విజయా గార్డెన్స్ స్వామినాథన్
అసోసియేట్ డైరెక్టర్ : చక్కా వెంకటేశ్వరరావు
నృత్య దర్శకులు : శీను
సహాయకులు : నందం హరిశ్చంద్రరావు, రమణబాబు, రహింఖాన్

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్రా : విజయ పిక్చర్స్
సీడెడ్ : రమణా మూవీస్
నైజాం : శ్రీ తారకరామా

తారాగణం :

సత్యనారాయణ	శ్రీదేవి
కాంతారావు	విజయభాను
త్యాగరాజు	గిరిజారాణి
ఈశ్వరరావు	బేబి గౌరి
అల్లురామలింగయ్య	బేబి బుజ్జి

మాడా వెంకటేశ్వరరావు

అతిథి నటులు :

గుమ్మడి, పేకేటి శివరాం, మోహన్‌బాబు
రమాప్రభ

నృత్యములు :

లక్ష్మీఛాయ, - లౌనా

నిర్మాతలు :

వడ్డే రమేష్, డి. బి. నారాయణ

మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :

దాసరి నారాయణరావు

శ్రీ గాయత్రీ ప్రెస్ విజయవాడ-11